# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 28, మార్చి 2023 8 పేజీలు


## జిల్లాలో కలెక్టర్ విస్తృత పర్యటన



2 లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 48

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

2 లో..

- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- కలెక్టర్ కార్యాలయంలో రంజాన్ వేడుకలపై మంత్రి సమీక్ష

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** పండుగలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకునేందుకు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.



- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

## ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషిచేయాలి



2 లో..

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారం దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో కృషిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్‌లో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రెబ్బెన మండలం నంబాల గ్రామానికి చెందిన ముదిపెల్లి పెంటయ్యకు గల పట్టా భూమికి సంబంధించిన కొలతలు చేయుటకు దరఖాస్తు చేసుకున్నానని, కొలతలు చేసి హద్దులు చూపించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

## ఉన్నత విద్య అభ్యసించి విజయాలు సాధించాలి

2 లో..



... పోలీసులు ఎళ్లప్పుడు మీకు సహాయ సహకారాలు అందిస్తారు - సీపీ రెమా రాజేశ్వరి

**ప్రభాతవార్త, ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ జైనూర్ సబ్ డివిజన్ పరిధిలో కల్లంపల్లి, కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంచుపల్లి గ్రామంలో కోటపల్లి నీల్వాయి పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ మీకోసంనిర్వహించడం జరిగింది.

వివరాలు 2 లో..

## పరిశ్రమల అబివృద్ధికి కృషిచేయాలి

**ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :** కుమ్రం భీం జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ పరిశ్రమల స్థాపనకు తద్వారా ఉపాధి కల్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమ శాఖ అధికారి రఘుతో కలిసి అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధిత అధికారులు కృషిచేయాలని, చిన్న పరిశ్రమల స్థాపన ద్వారా స్థానికులకు ఉపాధి లభిస్తుందని, జిన్నింగ్ మిల్లులు, రైస్ మల్లుల ద్వారా అనేక మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు.



... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలి



2 లో..

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :** వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితఓ కలిసి ఆర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. హాజీపూర్ మండలం పడ్తనపల్లి గ్రామానికి చెందిన కె.స్వామి తమ గ్రామస్థులకు గ్రామ శివారులో ఉన్న భూములు ఆయకట్టు కడెం కెనాల్ కింద సాగు చేసుకుంటున్నామని, కొంత మంది కాలువ పక్కనున్న దారిని కబ్జా చేయడంతో సాగునీరు రావడం లేదని, ఈవిషయమై విచారించి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలి



**మొదటిపేజీ తరువాయి :** రాపల్లి గ్రామానికి చెందిన ఏనుగు భూపతిరెడ్డి తమ గ్రామం ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపుకు గురైందని, జీవో నంబర్ 1,2017 ప్రకారం తన కుమారుడు మేజర్ సన్ డబ్బులకు అర్హుడని, తన కుమారుడికి మేజర్‌సన్ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన ఆర్.సుశీల తమ తాతకు తిమ్మాపూర్ గ్రామ శివారులో ఉన్న భూమిని తన చిన్నాన్న తప్పుడు ఆధారాలతో ఆయన పేరిట పట్టా చేసుకున్నారని తెలిసిందని, ఈ విషయమై విచారణ జరిపి అట్టి పట్టాను రద్దు చేస్తూ చట్ట ప్రకారం భూమిని పంచాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. కర్ణ మామిడి గ్రామస్థులు తమ గ్రామం ఎల్లంపల్లి ప్రాజెక్టులకు ముంపుకు గురైందని, తాము నిర్మించుకున్న ఇండ్లకు ఇచ్చే ఇందిరమ్మ డబ్బులనడు త్వరగా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. భీమిని మండలం బిట్టుర్పల్లి గ్రామానికి చెందిన మంతెన శంకరమ్మ తనకు గ్రామ శివారులో భూమి ఉందని, కొందరు తన భూమి పక్కన పామాయిల్ మొక్కలునాటి తన భూమిలో చొరబడి హద్దులు వేసుకుని అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేశారు. కరీంనగర్ వీణవంక మండలం బేతికల్ గ్రామానికి చెందిన గొట్టిముక్కల వీర వెంకటరామారావు తనకు బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామ శివారులోని భూమిని గతంలో రైతుబంధు వచ్చి నిలిచిపోయిందని, తిరిగి రైతుబంధు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. అలాగే వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో కలెక్టర్‌కు దరఖాస్తుల రూపంలో అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పెండింగ్ లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్య అభ్యసించి, విజయాలు సాధించాలి



**మొదటిపేజీ తరువాయి :** ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి మంచిర్యాల డీసీపీ సుధీర్ రామనాథ్ కేకక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమం సందర్భంగా సోమవారం కల్లంపల్లి,వెంచపల్లి గ్రామ లకి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మంచి కొరకు పోలీసు శాఖ తరపున ఒక మంచి ఉద్దేశంతో పోలీస్ మీకోసం కార్యక్రమం ద్వారా ఇక్కడికి రావడం జరిగిందని చాలా మంది చదువుకొనే యువకులు ఈ గ్రామంలో ఉన్నారని మంచిగా చదువుకోవడానికి, ప్రభుత్వం ఉద్యోగం లేదా ఏదైనా మంచి ప్రైవేటు ఉద్యోగం సాధించడానికి పో లీస్ తరపున మీకు కావలసిన సహాయ సహకారం అందిస్తామని సీపీ తెలిపారు. అమ్మాయిలు కూడా చదువుకోవాలని ప్రభుత్వ సంబంధించిన రెసిడెన్సియల్ హాస్టల్స్ ఉన్నాయని అక్కడికి పిల్లలను పంపించి చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు పెద్ద స్థాయిలో బయటికి వెళ్లాలి మంచి ఉద్యోగంతో ముందుకు ఎదగాలి మన దగ్గర పుట్టినటువంటి ఆడపిల్లలు మంచిగా చదువుకొని ఉద్యోగాలు చేసుకుని ఒక ఫైనాన్షియల్ ఇండిపెండెన్స్ కావాలని అన్నారు. సంవత్సరంలో ఈ ఊరిలో ఉన్నటువంటి ముఖ్యంగా యువకులు, పిల్లలు చదువుతున్నారు. వాళ్లందరికి కూడా మా పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటారని ఉద్యోగ పరంగా వాళ్లకి కాపిటిటివ్ ఎగ్జామినేషన్ చదువుకోవడానికి వాళ్లకి అవసరం ఉన్నటువంటి సహాయం చేస్తాం, కోచింగ్ సెంటర్‌లో జాయిన్ చేయించడం వాళ్లకి కోచింగ్ మేటిరియల్ ఇప్పించడం జరుగుతుందని అన్నారు. పోలీస్ తరపున మీకేం సహాయం కావాలో తెలియచేయాలని తెలిపారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ తరపున స్కూల్‌లలో , కాలేజిలలో,రెసిడెన్సియల్ స్కూల్స్‌కి, కాలేజ్ ఎడ్యూకేషన్ కొరకు దగ్గర ఉన్నటువంటి మంచిర్యాల్ కానీ కరీంనగర్ కానీ హైదరాబాద్ కిపై చదువుల కోసం వెళ్లిన వారికి అడ్మీషన్‌ల విషయంలో సహాయం చేస్తామన్నారు. గతంలో ఉన్నటువంటి పరిస్థితి పోలీస్ అంటే దూరం నుండి చూసి భయపడి పారిపోయే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు అలా లేదన్నారు. మమ్మల్ని మీరందరూ కూడా ఒక కుటుంబ సభ్యులుగా చూసుకొని మీకు అవసరం ఉన్నటువంటి సహాయం మమ్మల్నీ అడగాలని అన్నారు. ఇక్కడ పోలీసు అధికారులు మంచిగా యూనిఫామ్ వేసుకొని ఎంతో గర్వంగా నిలబడి మీ ముందు డ్యూటీ చేస్తున్నారని అదే విధంగా ఈ వంచపల్లిలో ఉన్నటువంటి ప్రతీ ఒక్క యువతీ, యువకులు కూడా ఐపీఎస్ అధికారి ఏఐఎస్ అధికారి కావాలని అన్నారు. ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగం సాధించాలని మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం తరపున చాలా పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువస్తే సంబంధిత ప్రభుత్వ శాఖల వారితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషచేస్తాం అన్నారు. గ్రామంలో మహిళలకు చీరలను, కొన్ని కుటుంబాలకు బియ్యం , యువకులకు వాలీబాల్ కిట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జైనూర్ ఏసీపీ నరేందర్, చెన్నూరు పట్టణ సీఐ వాసుదేవరావు, కోటపల్లి ఎస్ఐ వెంకట్,నీల్వాయి ఎస్ఐ నరేష్, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత విద్య అభ్యసించి, విజయాలు సాధించాలి



**మొదటిపేజీ తరువాయి :** వాంకిడి మండలం బండాకాష్ గ్రామానికి చెందిన తొడసం పత్రుబాయి, ఆత్రం బినాబాయిలు తమ పిల్లను పోషించుకోవడం కోసం వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ వేరు వేరుగా దరఖాస్తు చేసుకున్నారు. మహారాష్ట్ర గడ్చిరోసి జిల్లా అహెరి గ్రామానికి చెందిన లలిత బాబుబలాల్ గంగావత్ తన భర్త పేరిట బెజ్జూర్ మంలడంలోని చిన్న సిద్ధాపూర్ గ్రామ శివారులో భూమి ఉందని, పహాని రికార్డులందు తన భర్త పేరు తప్పుగా నమోదు కాగా వేరే వ్యక్తులు ఇట్టి భూమిని అక్రమంగా పట్టా మార్పిడి చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ పట్టా మారనఉపను నిలుపుదల చేసి తన పేరిట పట్టా చేసి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెజ్జూర్ మండలం లుంబిని నగర్ గ్రామానికి చెందిన దుర్గం సునిత తన కుమారుడు 72 శాతంతో దివ్యాందుడని, ఆసరా పథకం కింద పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన అజ్మీర మోతిలాల్ తనకు గ్రామ శివారులో భూమి ఉందని ఇట్టి భూమికి పట్టా పాసు పుస్తకం మంజూరు చేసి రైతుబంధు వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. అదే విధంగా జిల్లాలోని ఆయా మండల, గ్రామాల చెందిన అర్జీదారులు తమ తమ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కలెక్టర్ విస్తృత పర్యటన

## - ఆరోగ్య మహిళా కార్యక్రమంలో నార్మల్ డెలివరీలపై అవగాహన కల్పించాలి

<u>నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :</u>



**మొదటిపేజీ తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి సోమవారం రోజు విస్తృతంగా పర్యటించారు. కడ్తాల్ ఎంట్రెన్స్, స్ట్రీట్ లైట్స్, శ్యామ్‌ఘడ్, ఎన్టీఆర్ మినీస్టేడియం, పాల్ టెక్నిక్ కాలేజ్, బంగల్‌పేట్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా సోఫీనగర్ నుంచి కడ్తాల్ వరకు హైవే రోడ్డు మధ్యలో ఏర్పాటుచేసిన స్ట్రీట్ లైట్, శ్యామ్‌డ్ పరిసర ప్రాంతాలలో, ఎన్టీఆర్ మినీ స్టేడియంలో వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్, లైట్స్ తదితర ఏర్పాట్ల కోసం డిటేల్ ప్రాజెక్ట రిపోర్టును తయారుచేసి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించాడు. అనంతరం పాల్‌టెక్నిక్ కాలేజీలో మెడికల్ కాలేజీ విద్యార్థుల వసతి ఏర్పాట్లపై ప్రిన్సిపాల్ అన్నపూర్ణను వసతి ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగల్‌పేట్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఎఎన్‌సి చెకప్ ఓపి పరిశీలించి రిజిస్టర్‌లో నమోదైన వివరాలు అడిగి తెలుసుకుని నార్మల్ డెలివరీలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారకు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, ఎంఆర్‌వో, డిఈ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో
# పండుగలు జరుపుకోవాలి

**మొదటిపేజీ తరువాయి :** నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలతో పాటు ఆయా గ్రామాల్లో మైనార్టీ సోదరులు నెల రోజులపాటు ఉపవాస దీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతీరోజు పరిశుద్ధమైన తాగునీరు, విద్యుత్ సరఫరాను మసీదుల వద్ద పరిశుభ్రతను నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిర్మల్ పట్టణంలో కొత్తగా రంజాన్ ప్రార్థనలు నిర్వహించేందుకు ఈద్గా స్థలాన్ని కేటాయించి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, దీన్ని రంజాన్ నాటికి పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వం రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మైనార్టీలకు రంజాన్ గిఫ్ట్‌లను అందజేస్తుందని తెలిపారు. రంజాన్ మాసంలో ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. నిర్మల్ జిల్లాలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో రంజాన్ మాసానికి శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్మెన్‌లు ఈశ్వర్, రాజేంధర్, జాబీర్‌అహ్మద్, అధికారులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల అభివృద్ధికి
# కృషిచేయాలి

**మొదటిపేజీ తరువాయి :** టీఎస్ ఐపాస్ పోర్టల్‌లో పరిశ్రమల స్థాపన



కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి జిల్లా పారిశ్రామికి ప్రోత్సాహక కమిటి ఆమోదం ప్రకారం వివిధ శాఖలకు సంబంధించిన అనుమతులను నిబంధనల మేరకు త్వరిత గతిన మంజూరు చేయాలని ఆధికారులను ఆదేశించారు. టీ ప్రైడ్ పథకం కింద 2 యూనిట్లకు పెట్టుబడి రాయితీ, 4 యూనిట్లకు వడ్డీ రాయితీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమ ప్రాజెక్టు అధికారి అశోక్, ఎల్‌డిఎం కోవ హనుమంతు, ఎస్‌సి కార్పొరేషన్ అధికారి సజీవన్, డీటిసిపి మైనింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలు

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు దుర్గాభవాని



**పెంబి, ప్రభాతవార్త :** ఇటీవల రాహుల్‌గాంధీపైన వేసిన అనర్హత వేటు ప్రజల తరపున కొట్లాడే నాయకునికి వేసిన సంకెళ్ల లాంటివని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు దుర్గా భవాని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి విలేకర్లతో ఆమె మాట్లాడారు. ఈ దేశ ప్రజల తరపున కొట్లాడడం కోసం ప్రాణాలు కోల్పోయిన కుటుంబంలో పుట్టిన రాహుల్‌గాంధీ ఈరోజు ఎంపీ పదవి కోల్పోయిన వెనకడుగు వేయనికి రాహుల్‌గాంధీ సావర్కర్ వారసుడు కాదు అని తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డిపైన పెట్టిన అక్రమ కేసు కూడా ఇంద్రకరణ్‌రెడ్డి అహంకారంకి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, నాయకులు మల్లెపల్లి స్వామి, రాజలింగు, అర్జన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్గాం తండాలో కలప దొంగలు

### - పట్టించుకోని అటవీశాఖ అధికారులు



**కుభీర్, ప్రభాతవార్త :** కుభీర్ మండలంలోని బెల్గాం తాండాకు వెళ్లే రహదారి పక్కన అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు గత కొన్ని రోజులుగా అడవిలో కలప నరికి కుప్పలుగా వేసి ఉన్న దృశ్యాలు కంటి ముందర ఉన్నప్పటికి అటవీశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అటవీశాఖ అధికారులు సమయపాలన ఏ విధంగా ఉందో తెలియని పరిస్థితి అటవీశాఖ అధికారులు ఏ సమయానికి వచ్చి ఎప్పుడు వెళ్తారో తెలియదు మరి. అటవీశాఖ అధికారులకు ఫోనులో సంప్రదించగా ఈ రోజు సమాచారం ఇచ్చారు కదా రేపు సంబంధిత అధికారినఇ పంపిస్తాను అని ఫోనులో చెబుతున్నారు అటవీశాఖ అధికారులు. ఉద్యోగం చేస్తున్నారా లేదా ఫోనులోనే సమాచారాలు తెలుసుకుంటున్నారా, జిల్లా అటవీశాఖ అధికారులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

# సారంగాపూర్‌లో మంత్రి ఐకెరెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



సారంగాపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున నిర్మల్ మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డికి పోలీసులు ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా సారంగాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నిర్మల్, స్వర్ణ, రహదారి బస్టాండ్ వద్ద మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. నిర్మల్ పట్టణ మున్సిపాలిటిలో జరిగిన అవకతవకలపై ఆధారాలతో నిరూపించడాన్ని మంత్రి ఆయన అనుచరులు జీర్ణించుకోలేక, బీఆర్ఎస్(టిఆర్ఎస్) పార్టీ నాయకులు మహేశ్వర్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. మున్సిపాలిటి ఉద్యోగాల్లో అక్రమాలు జరుగకపోతే కేటాయించిన ఉద్యోగాలను ఆనాడే ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. వెంటనే మహేశ్వర్‌రెడ్డికి ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, డిసిసి వైస్ ప్రసిడెంట్ సామల వీరయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ శంకర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బడి పోతన్న, మండల బీసీ సెల్ కన్వీనర్ మధు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, సీనియర్ నాయకులు శ్రావణ్‌కుమార్, సాయబ్‌రావు, భూమారెడ్డి, లక్ష్మణ్, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ పై అనర్హత వేటు ప్రజల తరపున కొట్లాడే నాయకునికి వేసిన సంకెళ్లు



**ఖానాపూర్, ప్రభాతవార్త :** రాహుల్‌గాంధీ పైన వేసిన అనర్హత వేటు ప్రజల తరపున కొట్లాడే నాయకునికి వేసిన సంకెళ్ల లాంటివని ఏఐసిసి రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశ ప్రజల తరపున కొట్లాడడం కోసం ప్రాణాలు కోల్పోయిన కుటుంబంలో పుట్టిన రాహుల్‌గాంధీ ఈరోజు ఎంపీ పదవి కోల్పోయిన వెనకడుగు వేయనికి రాహుల్‌గాంధీ సావర్కర్ వారసుడు కాదు అని తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డిపైన పెట్టిన అక్రమ కేసు కూడా ఇంద్రకరణ్‌రెడ్డి అహంకారంకి నిదర్శనం అని ఐకె రెడ్డి ఇకనుంచి ఇనమ్ భూముల కబ్జా రెడ్డి అని పేరు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దుర్గాభవాని, ఖానాపూర్ నియోజకవర్గం నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రఫిక్, మైనార్టీ అధ్యక్షులు బబ్లు, సీనియర్ నాయకులు తుమ్మల మల్లేష్, సలీం, యాదగిరి, మారంపల్లి రాజేశ్వర్, భూషణ్, బోదాస్ రాజన్న, శ్రీనుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక దృక్పథం పట్ల నైపుణ్యాలు అలవర్చుకోవాలి

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :** విద్యార్థులు వైజ్ఞానిక దృక్పథం పట్ల నైపుణ్యాలు అలవర్చుకునేలా చేయాలని జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎ.రవీంధర్‌రెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్ సేయింట్‌థామస్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీఫైనల్ 2 జీవా భౌతికశాస్త్రాల పరీక్షలు విద్యార్థులకు వచ్చిన మార్కుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని అన్నారు.



## నిర్మల్ వార్త



# వివోఏల సమస్యలను పరిష్కరించాలి

**పెంబి, ప్రభాతవార్త :**



పెంబిలో వివోఏలుగా ఉద్యోగం చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని ఏపిఎం గంగారెడ్డికి మండల వివోఏలు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ వివోఏని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేలు అందజేయాలని అన్నారు. 10 లక్షల రూపాయల సాధారణ భీమా, ఆరోగ్య భీమా కల్పించాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి సిరిపెల్లి రమేష్, కోశాధికారి సుంచు స్వప్న, ఐకెపి వివోఎస్‌లు బోసు సుజాత, మమత, బేకం సబిత, సవ్వ రమేష్, దిలీప్ సుదర్శన్, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**



నిర్మల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెలాఖరులోగా సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్న నిబంధనతో అధజకారులు నిర్మాణాలను వేగవంతంగా చేపట్టారు. ఈజీఎస్ నిధులతో రోడ్లు వేయడంతో ఏళ్ల తరబడి రోడ్డు సమస్యలు తీరనున్నాయి. నూతన రోడ్లు వేయడం తో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వాలా అసోసియేషన్ అధ్యక్షునిగా నాలం శ్రీనివాస్‌రావు

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోనఇ వాకింగ్ అండ్ లాఫింగ్ అసోసియేషన్ (వాలా) నూతన అధ్యక్షులుగా నాలం శ్రీనివాస్ రావు ఎన్నికైనట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునికి వాళా అసోసియేషన్ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాలా అధ్యక్షుడు మాట్లాడుతూ వాకింగ్, లాఫింగ్ ఆరోగ్యానికి ప్రయోజనకరమైన అంశాలని పేర్కొన్నారు.

# సార్ మూవీ నిర్మల్ ఉపాధ్యాయులకు ఉచితంగా తిలకించే అవకాశం

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**




లెక్చరర్ నేపథ్యంలో తెరకెక్కిన సార్ మూవీని నిర్మల్ నియోజకవర్గ ఉపాధ్యాయులు ఉచితంగా తిలకించేలా అవకాశం కల్పిస్తున్నట్లు నిర్మల్ విద్యాశాఖ అధికారి రవీంధర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 28వ తేదిన నిర్మల్ నియోజకవర్గంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు, కాలేజీ ప్రిన్సిపాల్స్, ఈనెల 29న ఉపాధ్యాయులకు నిర్మల్ పట్టణంలోని తిరుమల థియేటర్‌లో ఉదయం ఫ్రీగా మూవీ చూయించనున్నామన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలి

**- సీఎం కేసీఆర్ హయాంలోనే అన్నివర్గాల సంక్షేమం**
**- ఆత్మీయ సమ్మేళనంలో ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

లోకేశ్వరం, ప్రభాతవార్త :





లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం రోజు నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అబ్దుల్లాపూర్ గ్రామానికి వచ్చిన విఠల్‌రెడ్డికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. విఠల్‌రెడ్డి గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సభా ప్రాంగణంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్, బీడీ కార్మికులకు, వృద్దులకు, వితంతువులకు పింఛన్లను బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని అన్నారు. అలాంటి పార్టీలకు బుద్ది చెప్పే సమయం వచ్చిందన్నారు. ఇంకో 7,8 నెలల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అటువంటి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని, కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఓటర్ల మేలుకొలుపుగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు లోలం శ్యాంసుందర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, ఎంపిపి లలిత భోజన్న, వైస్ ఎంపిపి మామిడి నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్‌బాబు, మండె శ్రీధర్, చిన్నారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఒప్పంద పద్దతిన ఉద్యోగ నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి**

ప్రభాతవార్త,ఆసిఫాబాద్ ప్రతినిధి:

జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని మహిళ ఎంపవర్మెంట్ జిల్లా హబ్‌నందు ఒప్పంద ప్రాతిపదిక ఉద్యోగ నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి సావిత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు అర్హులైన మహిళ, పురుష అభ్యర్థులు తమ విద్యార్హత ధృవపత్రాలతో జిల్లా సంక్షమ్ర అధికారి కార్యాలయం నందు సంప్రదించాలని తెఇలపారు. స్పెషలిస్టు ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ (మహిళలు) పోస్టుకుగాను ఆర్థిక/బ్యాక్/తత్స మాన రంగాలలో డిగ్రీ,పీజి చదివిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కనీసం మూడు సంవత్స రాలు ప్రభుత్వ, ప్రభుత్వ ఇతర సంస్థలలో అనుభవం కలిగి ఉండాలని, మల్టీటాస్క్ సర్వెంట్ (పురుషులు) పోస్టకు గాను 10వ తరగతి, ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో కార్యాలయ పని వేళల నందు సంప్రించాలని ఈ అవకాశాన్ని అరర్హత ఆసక్తి గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం

వాంకిడి, ప్రభాతవార్త :

వాంకిడి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వమించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు పారుపల్లి అజయ్ కుమార్ తెలిపారు. పార్టీ సమావేశానికి ముఖ్య అధితులుగా కుమ్రం భీం జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు రానున్నారు కావున మండలంలోని ఎంపిపి, సింగిల్ విండో చైర్మన్, ప్రతి గ్రామ పంచాయతీ గ్రామ కమిటి అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు, యువజన అధ్యక్షులు, మైనార్టీటి అధ్యక్షులు, ప్రతీ ఒక్క ముఖ్య నేతలు ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన శంకుస్థాపన చేసిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:

వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిదిలావస్థకు చెరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 15 ఫైనాన్స్ నిధులు 1,56 లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి జగదీశ్వర్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పేద ప్రజలకోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ పమెలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జెడ్పీసీ ఈఓ కృష్ణారెడ్డి, భువనగిరి జోన్ డీఎస్పీ రాజేష్‌చంద్ర, చౌటుప్పల్ ఇంచార్జ్ ఎసీపీ వెంకట్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి కే.మల్లికార్జున్‌రావు, డిప్యూటి డిఎంహెచ్ఓ యశోధ, కార్యనిర్వాహణ అధిఆకరి డాక్టర్ సుమాన్ కల్యాణ్, ఎంపీపీ నూతి రమేష్‌రాజు, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, స్థానిక ఎంపీటీసీలు పలుసం రమేష్, కుందారపు యశోధ, బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు సోమవారం శ్రీ సరస్వతి పీఠం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణమధ్య క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ రావుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి దహెగాం గోవిందరావు, పూదరి సత్యనారాయణ, భోనగిరి సతీష్‌బాబు, జిల్లా కార్యకారిణి సభ్యులు, ప్రబంధకారిణి సభ్యులు, ఆచార్యులు, కోట వెంకన్న, నాగుల శ్రీనివాస్, కొడిపాక వేణుగోపాల్, కల్లూరి సంతోష్, రఘుగౌడ్, దరిపెల్లి కృష్ణమాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు మార్చి 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, ప ంచామృతాభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, వర్రా వెంకటరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనా న్నరు

# మంచిర్యాల వార్త

## వివోఏల సమస్యల పరిష్కారంపై సమ్మె నోటీసు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల మండల కేంద్రంలో మహిళా సమైఖ్య కార్యాలయంలో వివోఏలు సమస్యల పరిష్కారం కోసం ఏపీఎం గురుదేవ్‌కు సమ్మె నోటీసును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ వివోఏని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించి, ఐడి కార్డులు ఇవ్వాలని, కనీస వేతనం 26000 రూపాయలు చెల్లించాలని, వివో గ్రేడింగ్‌కు సంబంధం లేకుండా ప్రతీనెల వివోఏ వ్యక్తిగత అకౌంట్‌కు జమ చేయాలని కోరారు. 10 లోల రూపాయల సాధారణ భీమా, ఆరోగ్య భీమా కల్పించాలని కోరారు. అర్హులైన వీవోఏలకు సీసీ లుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల ఐకెపి వివోఏ సంఘం అధ్యక్షుడు కె.రాజు, కార్యదర్శి కెర్బా, కోశాధికారి శ్రీలత, సభ్యులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు సోమవారం డీఎస్పీవో శివకృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్బిఎం ట్రైనింగ్ అధికారులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సఖి జిల్లా అధికారి మమత మహిళా సమస్యలపై భద్రత, సంరక్షణ అంశంపై అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు, అధికారులు, మహిళా సాధికారత కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సురేష్‌బాబు, బాసర ఎంపిడివో నాగనాథ్, ఎంపిపి అయేషా అఫ్రోజ్‌కాన్, మాజీ పిఎసిఎస్ చైర్మెన్ సురేంధర్‌రెడ్డి, ఐసిడిఎస్ అధికారులు, సమైక్య సంఘాల సభ్యులు, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 27 ప్రభాతవార్త

ప్రపంచ రంగస్థల దినోత్స వం సందర్భంగా స్థానిక గాంధీపార్ క్సెంటర్‌లో సీనియర్ కళాకారులు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ అధ్యక్షతన ప్రపంచ రంగస్థల దినోత్స వ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కళాకారులు మాట్లాడుతూ గాంధీపార్క్ సెంటర్‌ను కళారంగానికి కావలసిన హంగులతో ఏర్పాటు చేసి రంగస్థల ప్రదర్శనలకు ఉపయోగపడేలా చేయాలని కోరారు. అర్హులైన పేద కళాకారులకు రామస్వామి గట్టు వద్ద ఇల్లు ఇప్పించాలని, కళాసంస్థలకు మైక్‌లు, కర్టెన్లు, సంగీత పరికరాలు, మేకప్‌సామాన్లు తదితర వస్తువులకు లోన్లు మంజూరు చేయాలని, అర్హులైన కళాకారులకు పెన్షన్‌మంజూరు చేయాలని కోరారు. ?ఈ కార్య క్రమంలో సీనియర్ కళాకారులు బాచిమంచి కొండన ్న, చప్పిడి భిక్షం , ధూళిపాళ రామకృష్ణ, గోవిందు,బత్తిని మల్లయ్య,సోమగాని రామన ్న, కొట్టు బాబు, భద్రాచలం, ఎం.రమేష్, బద్రి, జి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె.జాన్‌సైదా, అన్నమ్మ,గొట్ట ముక ్కల రాములు, రాజా, గుండా రమేష్, వి.రంజిత్, జెవిఎల్ తదితర కళాకారులు

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :





కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరుగుతున్న పాదయాత్ర ఖైర్‌గాం,ఎడవెల్లి మీదుగా రెబ్బెన చేరుకుంది. పేదల ఇళ్లలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పరిశీలించారు. భట్టి విక్రమార్క వస్తున్నారని తెలుసుకున్న గ్రామస్థులు ఆయన దగ్గరకు వచ్చి తమకు ఇళ్లు లేవని చెప్పుకుని బాధ పడ్డారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అందరికి న్యాయం చేస్తామని భట్టి విక్రమార్క ప్రజలకు భరోసా కల్పించారు. రెబ్బెనలో జరిగినటువంటి సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వట్టివాగు ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, అడ ప్రాజెక్టు నిర్మాణం కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులకు నీరు సరిగా అందడం లేదని పేర్కొన్నారు. వచ్చే ప్రభుత్వం తమదేనని రైతులకు మరిన్ని కాలువలు త్రవ్వి నీరందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిన అభివృద్ధే ప్రస్తుతం కుమ్రం భీం జిల్లాలో కనబడుతుందని ఆయన అన్నారు. కార్యకర్తలు నిరుత్సాహానికి గురికాకుండా పార్టీ కొరక కొరకు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పేపర్ లీక్ కావడం ప్రజలకు ఇబ్బందులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి నెరవేర్చడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, మర్సుకోల సరస్వతి గణేష్ రాథోడ్, మండల అధ్యక్షుడు ఎల్. రమేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం దేవాజీ, జిల్లా నాయకులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల ప్రచారం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. సోమవారం ఇంటర్ పరీక్షా కేంద్రం వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సౌకర్యాలను వివరిస్తూ విద్యార్థులకు కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.సి.హెచ్ రాజు మాట్లాడుతూ కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత మూడు సంవత్సరాలుగా అధిక ప్రవేశాలతో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దత్తాత్రేయ, డా.టేమాజి, బి.వెంకటేశం, శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, మహేష్ పాల్గొన్నారు.

## స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించని జీఆర్ఎన్ యాజమాన్యం

**- బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అజ్మీరా ఆత్మారాం నాయక్**

రెబ్బెన, ప్రభాతవార్త :

బెల్లంపల్లి ఏరియాలో ఖైరిగుడా సింగరేణి ఉపరితల గనిలో జీఆర్ఎన్(ఓబీ కాంట్రాక్ట్) యాజమాన్యం స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీజేపి రాష్ట్ర కౌనిల్ అజ్మీరా ఆత్మారాం నాయక్ స్థానిక నిరుద్యోగులు, భూ నిర్వాసితులతో నిరసన కార్యక్రమం చేపట్టరు. ఈ సందర్భంగా ఆత్మారాం నాయక్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి స్థానికేతరులను తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పించి, స్థానికులకు మొండిచేయి చేపిస్తున్నాని ఆరోపించారు. స్థానికతని ఆధారం చేసుకుని ఎంత మదికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని జీఆర్ఎన్ యాజమాన్యాన్ని నిలదీశారు. గతంలో భూ నిర్వాసితులు, స్థానికులు ఉద్యోగ అవకాశాలు కల్పించిఆలని జీఆర్ఎన్ యాజమాన్యాన్ని సంప్రదించగా వ్యంగంగా మాట్లాడారని నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాసితులు తెలిపారు.



నిరసన కార్యక్రమంలో పోలీసులు జోక్యం చేసుకొని అజ్మీరా ఆత్మారాం నాయక్‌ని వాంకిడి

## సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

జైనూర్,ప్రభాతవార్త :



పౌష్టికాహారం తీసుకోవడం వల్లనే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చని ఐసీడీఎస్ సీడీపీఓ ఇందిరమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహార లోపం అరికట్టేందుకు మార్చి 20 నుండి ఏప్రిల్ 3 వరకు పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో 8,9 తరగతి విద్యార్థులకు పోషకాహారం, చిరుధాన్యాల ఆవశ్యకత, రక్తహీనత నివారణ, వ్యక్తిగత పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు నిర్వహించి మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సోనేరావు, సూపర్‌వైజర్లు పెంటుబాయి, అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.

## ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు, ధ్రువపత్రాలు జారీ

**-జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ప్రభాతవార్త,ఆసిఫాబాద్ ప్రతినిధి :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు న్విడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి జిల్లా మహిళా, శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆద్వర్యంలో ఐదుగురు ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లకు గుర్తింపునిచ్చి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:



కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామానికి చెందిన గుర్లే శంకర్ గత కొన్ని రోజుల క్రితం మరణించగా సోమవారం అతని కుటుంబాన్ని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు పరామర్శించారు. గుర్లే శంకర్ మృతిచెందడం బాధాకరమని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలీ సంక్షేమ సంఘం కుమ్రం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌత్రే గోపాల్, శివపూర్,బారెగూడ మాజీ ఎంపిటిసి మందాడే సుధాకర్, వార్డు మెంబర్ వశాకే హనుమంతు, కోసి గ్రామ పటేళ్ల సంఘం అధ్యక్షుడు ఆదే బాబురావు, మాలీ సంఘం కోసిని గ్రామ కమిటి అధ్యక్షుడు మొర్లే బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభం

దహెగాం,ప్రభాతవార్త:



దహెగాం మండలం పెసరికుంట గ్రామంలో సీసీరోడ్డు పనులకు సర్పంచ్ నక్క పద్మ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసి గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, వార్డు సభ్యులు మచ్చ శ్రీనివాస్ రాసకొండ శ్రీనివాస్, వార్డు సభ్యురాలు కమల, గ్రామ నాయకులు శంకర్ స్వామి,సతీష్,పెంటయ్య,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కెరమెరి తహసీల్దార్‌గా ఎండి జమీర్

కెరమెరి,ప్రభాతవార్త :



కెరమెరి తహసీల్దార్ ఎండి జమీర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో విధులు నిర్వహించిన తహసీల్దార్ సాయన్న బదిలీపై కౌటాలకు వెళ్లగా ఆయన స్థానంలో సిర్పూర్ (టి) మండల ఎండి జమీర్ బదిలీపై కెరమెరికి వచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు.

## 29న వారసంత వేలం పాట

జైనూర్,ప్రభాతవార్త :

ఈనెల 29న వారసంత వేలంపాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చేనెల 1వ తేదీ నుండి 31మార్చి 2024 వరకు ప్రతీ గురువారం మండల కేంద్రంలో నిర్వహించే వారసంతలో రుసుము వసూలు చేయుటకు ఈ వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు వేలంపాట కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వేలం పాటలో పాల్గొనేవారు గిరిజనులు అయి ఉండాలని రూ. 50 వేలు డిపాజిట్ చేసిన వారికి అర్హత ఉంటుందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

**- ఐటీడీఏ ఏపీఓ కనుక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్**



ఉట్నూర్, ప్రభాతవార్త: ఉట్నూర్ మండలంలోని గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్‌లు అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. రైతుబంధు, రెండు పడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలంటూ దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొమురం బాలు, ఓఎస్డీ కిష్టయ్య, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఏఓ రాంబాబు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శుభ్రత పాటించాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించి శుభ్రతను పాటించాలని డీఎల్పీఓ భిక్షపతిగౌడ్ అన్నారు. మండలంలోని రైతు వేదికలో సోమవారం ఎంపీపీ పోటే శోభాబాయి అధ్యక్షతన పల్లె ప్రగతిలో భాగంగా శుభ్రతపై సర్పంచులు, ఎంపీటీసీలు, జీపీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్బీఎం జిల్లా కో ఆర్డినేటర్ సందీప్ మండల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులకు పారిశుధ్యంతో పాటు శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రతి రోజు పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. తొలగించిన చెత్తతో పాటు పూడిక మట్టిను డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ వేణు, ఎంపీఓ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్‌ను తొలగించాలని కలెక్టర్ వినతి పత్రం అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలోని వైన్స్‌ను తొలగించాలని గ్రామస్తులు, కాలనీవాసులు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని తలమడుగు గ్రామంలోని ప్రధాన రోడ్డు పక్కన నివాస గృహం పక్కన గల వైన్‌షాప్‌వల్ల వైన్‌షాప్‌ను ఆనుకొని ఉన్న మా ఇండ్లలో ఉండలేని పరిస్థితి వచ్చిందన్నారు. మందు తాగి మందుబాబులు మా ఇండ్ల ముందర ఆడవాళ్లను చూడకుండా మూత్రం పోయడం వంటి పనులు చేస్తున్నారని, వెంటనే వైన్స్‌న్ తొలగించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు సంతోష్, ప్రశాంత్‌రావు, కార్తీక్, దేవన్న, బి దత్తు యాదవ్, కెఎ. వెంకన్న పాల్గొన్నారు.

## రేపు కాగజ్‌నగర్‌లో మైనార్టీ సబ్సిడి రుణాల ఇంటర్వ్యూలు

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త : కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖలో 2022-23 ఆర్థిక సంవత్సరం సంబంధించిన సబ్సిడి రుణం కొరకు దరఖాస్తు చేసుకున్న మైనార్టీ అభ్యర్థులకు ఈనెల 29 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఎస్. అజయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన కోరారు.

## ఆయుష్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలలో సోమవారం పిల్లలకు ఆయుష్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మానవ శరీరానికి అవసరం ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల శరీరానికి ఎలాంటి జబ్బులు రాకుండా ఉంటాయని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల కోసం ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇందులో రాగి లడ్డుతో పాటు అనేక రకాల పోషకాహార పదార్థాలు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా ప్రతి రోజు విద్యార్థులు యోగా ధ్యానం లాంటివి తప్పని సరిగా చేయాలని, దీని ద్వారా శారీర అలవాట్ల విడడంతో పాటు శరీరంలోని అవయవాలన్ని బలంగా తయారవుతాయని తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో 313 పిల్లలకు రాగి లడ్డూను పంపిణీ చేశారు. ఇందులో పదో తరగతికి చెందిన విద్యార్థులు 36 మందికి బ్రహ్మీ గ్రాన్యులుస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయూష్ సిబ్బంది జయబాబు, ఇన్‌చార్జి టీచర్ రేవతి, ప్రియాంక, ఏఎన్ఎం రాణి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గ్లోబల్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ బర్తడే వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా మెగా ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గ్లోబల్ స్టార్ మెగా పవర్ స్టార్ కొనిదెల రామ్ చరణ్ తేజ్ 38వ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని కేఆర్‌కే కాలనీలో గల ఓల్డ్ ఏజ్ హౌమ్‌లో వృద్ధులకు పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేకులు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మెగా ఫ్యామిలీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో అభిమానులు కార్తీక్ వినయ్, శ్రీనివాస్, వివేక్, నరేష్, ధీరజ్, స్వామి, వంశీ, వికాస్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## అక్రమ మట్టి తవ్వకాలు

తాంసి, ప్రభాతవార్త:



మండలంలోని వడ్డాడి గ్రామంలోని చెరువు నుంచి అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రెవెన్యూ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా చెరువు మట్టిని జేసీబీ సాయంతో అక్కడి స్థానిక నాయకులు టిప్పర్ల ద్వారా మండలంలోని పలు గ్రామాల పంట చేలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా ఎస్సై పుట్టిన రోజు వేడుకలు

జైనథ్, ప్రభాతవార్త:



జైనథ్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు పెర్సిస్ బిట్ల జన్మదిన సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. వీరికి ప్రతి ఒక్కరూ నాయకులు, పెద్దలు, పిల్లలు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నిండు నూరేళ్ల కలకాలం నవ్వుతూ ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు పలువురు నాయకులు తెలిపారు. ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి ఎస్సైను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఆహ్వాన పత్రిక అందజేత

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సీ దండే విఠల్‌కి కొమురంభీం కాంప్లెక్స్‌లో ఆలయ కమిటీ అడ్వైజర్ కోట్నాక్ ఉమేశ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. సిరికొండ మండలంలోని వాయిపేట్ గ్రామంలో ఉన్న మహంకాళి దేవాలయ బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 6వ తేదీన జరుపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి రావాలని కోరుతూ ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రిక అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ దవులే బాలాజీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ధానండ్ల ప్రభాకర్, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు తన్నీరు సతీష్ పాల్గొన్నారు.

# సీపీఆర్‌తో ప్రాణ రక్షణకు అవకాశం

### ... డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాంనాయక్

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త,

గుండెపోటుకు గురైన వారికి సకాలంలో సీపీఆర్ చేయడం ప్రాణ రక్షణకు అవకాశం ఉంటుం దని డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాం నాయక్ పేర్కొన్నారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని సీహెచ్‌సీలో భట్టుపల్లి, ఈస్‌గాం పీహెచ్‌సీలు, నౌగాం బస్తీ, సర్‌సిల్క్ యూపీహెచ్‌సీల వైద్య సిబ్బందికి,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం చాలా మంది



గుండె నొప్పితో మృతిచెందుతున్నట్లు గుర్తించిన ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సంక్షేమం కోసం అందరికి సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తుందని అన్నారు. అందులో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆకస్మాత్తుఉగా కిందపడి పోయిన వ్యక్తి ఛాతి మధ్యలో చేతులతో పలుమార్లు గట్టిగా నొక్కితే తిరిగి స్పృహలోకి వచ్చే అవకాశం ఉటుం దన్నారు. అనం తరం చికిత్స అందించాలని తెలి పారు. సీపీఆర్ చేయడం ప్రతీ ఒక్కరు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని తర్వాత గుండె నొప్పికి గురైన వారిని రక్షించే వీలు ఉంటుందని అన్నారు. అనంతరం ట్రైనర్లు డాక్టర్ నేహా, డాక్టర్ అజీమ్‌లు సీఆర్‌పై వైద్య సిబ్బందికి, ఆశా వర్కర్లులకు, ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కోటేశ్వర్‌రావు, సీహెచ్ఓ ఐజాక్, మెడికల్ ఆఫీసర్‌లు, వైద్య సిబ్బంది, ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజల కోసం సంక్షేమ పథకాలు

### -ఎమ్మెల్యే రేఖా నాయక్

### - ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 200 మంది చేరిక

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలోని దుర్బార్ హాల్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దళితబంధు, కళ్యాణలక్ష్మి, రైతు బీమా, రైతుబంధు, ఉచిత కరెంట్ వంటి ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ రూపొందించారన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతానికి కృషి చేయాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి గ్రామాల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వచ్చే నెల 14న 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహంను సీఎం కేసీఆర్ ఆవిష్కరించన్నుట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రేఖానాయక్ సమక్షంలో 200 మంది ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### -ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండలంలోని మూడు రోజుల పాటు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉమ్రి గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏళ్లు ఒక లెక్క ఈ తొమ్మిది ఏళ్ల మరో లెక్క అని తెలిపారు. ఈ తొమ్మిది ఏండ్లలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకొచ్చి రాష్ట్రంలోనే మారుమూల గ్రామాలను అభివృద్ధి చేశామన్నారు.మండలంలోని రత్నాపూర్ గ్రామానికి దశాబ్దాలల నుంచి నీళ్లు లేకపోతే మిషన్ భగీరథ నీళ్లు పంపించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ చెత్తను సేకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, ఏడీసీసీ డైరెక్టర్ పెందూర్ వనమా, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, కన్వీనర్ తోట వెంకటేష్, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ముకేష్ నాయకులు జీవన్‌రెడ్డి, సునీతరెడ్డి, ప్రకాస్, గంగాధర్, మాదవ్, వెంకట్‌రెడ్డి, పొచ్చన్న, గజానంద్, గంగన్న, శాస్త్రి, సత్యనారాయణ, సంతోష్, మహేశ్, మల్లేష్, రాంబాబు, పల్లవి, శ్రీకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# బాసర తరహాలో అడెల్లి పోచమ్మ ఆలయ పున: నిర్మాణ పనులు

### అడెల్లి పోచమ్మ గర్భాలయ పున: నిర్మాణానికి మంత్రి భూమిపూజ

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన అడెల్లి శ్రీ మహాపోచమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులకు సోమవారం రోజు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి పోచమ్మ అమ్మవారి గర్భాలయ పున: నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి, బాసర లాగే అడెల్లి పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పరిసరాల్లో తదితర పనులు చేపట్టగా రూ.10 కోట్లతో ప్రస్తుతం ఉన్న గర్భాలయాన్ని కృష్ణ శిలలతో అత్యదద్భుతంగా నిర్మిస్తామని అన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింతగా



విస్తరించాలన్న ఉద్దేశంతో మహాపోచమ్మ ఆలయ రూపు రేఖలను పూర్తిగా మార్చేందుకు నిర్ణ యించారు. దీనికోసం గాను రూ.6 కోట్ల 60 లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ నిధులతో ఆలయాన్ని మరింత విస్తరించనున్నారు. భక్తులకు అవసరమైన సదుపాయాలనఉ కల్పించ డంతో పాటు అన్ని హంగులతో ఆలయాన్ని పున: నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన పనులకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. యాదాద్రి తరహాలోనే పూర్తిగా కృష్ణ శిలలతో నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్‌నఉ రూపొందించారు. గర్భాలయంలోని అమ్మవారి విగ్రహం మినహా దేవాల యాన్ని పూర్తిగా ఆధునీక రించను న్నారు. దాదాపు రూ.6.60 కోట్లతో గర్భగుడి అర్థమండపం, చేపట్ట నున్నారు. అలాగే మరో కోటి రూపాయలతో రాజగోపురం, రూ.60 లక్షలతో ఆలయాన్ని నిర్మించనున్నారు. ఆలయ కమిటి చైర్మెన్ ఐటి చందు, ఎంపిపి మహి పాల్‌రెడ్డి, మండల ఇంచార్జి మురళీధర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ సుచరిత రాజేశ్వర్, మండల కన్వీనర్ మాధవరావు, సొసైటి చైర్మెన్ నారాయణ రెడ్డి, మాణిక్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ రాజ్ మహమ్మద్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

నస్పూర్, ప్రభాతవవార్త



నస్పూర్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బిఆర్ఎస్‌వి మంచిర్యాల నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దగ్గుల మధు కుమార్ పరీక్షా ప్యాడ్, పెన్ను లను అందజేశారు. ఈ సందర్భంగా మధు కుమార్ మాట్లాడుతూ భారాస ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఎన్నో పాఠశాలలను ప్రారంభించిందన్నారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో మెరుగైన ప్రతిభకనబర్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నస్పూర్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ మౌనిక, బిఆర్ఎస్వి నాయకులు సాయి కిరణ్, ఇండ్ల కిరణ్, సాజిద్, చోటు, బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కాటం రాజు, మండల క్రాంతి కుమార్, కందుల ప్రశాంత్, సాయి, మహమ్మద్ సాజిద్, తాజ్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఆత్మీయ సమ్మేళనానికి ప్రజలు తరలిరావాలి

ఖానాపూర్, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో నేడు మంగళవారం రోజున ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి తెలియజేశారు. ఈ ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇంచార్జి గంగాధర్ గౌడ్, జిల్లా జడ్పి చైర్మెన్ విజయలక్ష్మి, రామకృష్ణరెడ్డి, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాంనాయక్ పాల్గొంటారని, అన్నారు. కావున మండలంలోని నర్సాపూర్, నచ్చన్ ఎల్లాపూర్, కొత్త మద్దిపడగ, పాత మద్దిపడగ, లక్ష్మీసాగర్, ఎలగడప, దిల్దార్‌నగర్ తదితర గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు ఉదయం 10 గంటలకు పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ కడెం మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎండి హసీబ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## తలసేమియా వ్యాధిగ్రస్థులకు మెరుగైన వైద్య సేవలు

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :



జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్, సికిల్ తాల్ వ్యాధి గ్రస్థులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం రెండ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి మంచిర్యాల శాఖ అందిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలపై సొసైటి జిల్లా చైర్మెన్ కంకణాల భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్, జిల్లా కమిటి సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తలసేమియా, సికల్‌సెల్, సికిల్ తాల్ వ్యాధిగ్రస్థుల సంక్షేమం దిశగా వారికి మెంజకోకల్, నిమ కోకల్, హైపటిస్ బి వ్యాక్సిన్స్ ప్రభుత్వం ద్వారా అందించడం, 3 నెలలకు ఒకసారి విడతల వారీగా మెగా వైద్య శిభిరం నిర్వహించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెనెక్టమీ శస్త్ర చికిత్స చేయించడంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వార్షిక సర్వసభ్య సమావేశం, జిల్లా రెడ్‌క్రాస్ సభ్యుల ఎన్నికల నిర్వహణపై కార్యచరణ రూపొందించాలని, ఇటీవల రాష్ట్ర గవర్నర్‌చే జిల్లాకు ఇచ్చిన స్వర్ణ పథకం, మెరిట్ సర్టిఫికెట్ దాతలకు అందజేయడంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటి ప్రతినిధులు డా.ఎస్.వి.మధుసూదన్‌రెడ్డి, ఎస్.నాగేంధర్ తదితరులు పాల్గొన్నారు.